## 6. నారాయణ తే నమోనమో

**బెహాగ్ రాగం : ఆదితాళం**
**సంగీతకర్త : శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ**

ప॥ నారాయణతే నమో నమో
నారద సన్నుత నమో నమో ॥ ॥ నారాయణ ॥

చ॥ మురహర భవహర ముకుంద మాధవ
గరుడగమన పంకజనాభ
పరమపురుష భవబంధ విమోచన
నరమృగ శరీర నమో నమో ॥ ॥ నారాయణ ॥

చ॥ జలధిశయన రవిచంద్ర విలోచన
జలరుహభవ నుత చరణయుగ
బలిబంధన గోపవధూ వల్లభ
నళినోదర తే నమో నమో ॥ ॥ నారాయణ ॥

చ॥ ఆదిదేవ సకలాగమ పూజిత
యాదవకుల మోహన రూప
వేదోద్ధర తిరు వేంకట నాయక
నాదప్రియతే నమో నమో ॥ ॥ నారాయణ ॥

## 6. NaaraYaNa tE namOnamO

bhhaag raagam : Adi talam
Music Composed by : Sri Mangalampalli Bala Murali Krishna

P|| NaraayaNatE namO namO
naarada sannuta namO manO || NarayaNa ||

C|| Murahara Bhavahara mukunda madhava
garuDa gamana pankajanaabha
Parama Purusha Bhavabandha Vimochana
Naramruga SarIra namO namO || NarayaNa ||

C|| jaladhiSayana ravichandra vilOchana
jalaruhabhava nuta charaNayuga
balibandhana gOpavaDhU vallabha
nalinOdara tE namO namO || NaryaNa ||

C|| AdidEva sakalaagama pUjita
yaadavakula mOhana rUpa
vEdodhdhara tiruvEnkata naayaka
NaadapriyatE namO namO || NarayaNa ||




## 7. ముద్దుగారే యశోద

**కురంజి రాగం : ఆదితాళం**
**సంగీతకర్త : శ్రీ నేదునూరి కృష్ణమూర్తి**

ప॥ ముద్దుగారే యశోద ముంగిటి ముత్తెము వీడు
తిద్దరాని మహిమల దేవకీ సుతుడు ॥ ॥ ముద్దు ॥

చ॥ అంత నింత గొల్లెతల అరచేతి మాణికము
పంతమాడే కంసుని పాలి వజ్రము
కాంతుల మూడు లోకాల గరుడ పచ్చ పూస
చెంతల మాలోనున్న చిన్నికృష్ణుడు ॥ ॥ ముద్దు ॥

చ॥ రతికేళి రుక్మిణికి రంగుమోవి పగడము
మితి గోవర్ధనపు గోమేధికము
సతమై శంఖచక్రాల సందుల వైఢూర్యము
గతియై మమ్ము గాచె కమలాక్షుడు ॥ ॥ ముద్దు ॥

చ॥ కాళింగుని తలలపై కప్పిన పుష్యరాగము
ఏలేటి శ్రీ వేంకటాద్రి ఇంద్రనీలము
పాల జలనిధిలోన పాయని దివ్యరత్నము
బాలుని వలె తిరిగీ పద్మనాభుడు ॥ ॥ ముద్దు ॥

## 7. MUDDUGARE YASODAA

Kuranjiraagam : Adi talam
Music Composed by : Sri nEdunUri krishna murthy

P|| MuddugarE yaSodaa mungiTi muttemu vIDu
tiddaraani mahimala dEvakI sutuDu || muddu ||

C|| anta ninta golletala aracheti maaNikamu
pamtamaadE kamsuni paali vajramu
kaantula mUDu lOkaala garuDa pachcha pUsa
chentala maalOnunna chinnikrishnuDu || muddu ||

C|| ratikELi rukmiNiki rangumOvi pagaDamu
miti gOvardhanapu gOmEdhikamu
satamei Sankhachakrala sandula veidhUryamu
gatiyei mammu gaachE kamalAkshuDu || muddu ||

C|| kaaLinguni talalapei kappina pushyaraagamu
ElETi sree vEnkataadri indranIlamu
paala jalaniDhilOna paayani divyaratnamu
baaluni vale tirigI padmanaabhuDu || muddu ||

## 1. భావములోన

**శుద్ధ ధన్యాసి రాగం : ఆదితాళం**
**సంగీతకర్త : శ్రీ నేదునూరి కృష్ణమూర్తి**

ప ॥ భావములోనా బాహ్యము నందును
గోవింద గోవింద యని కొలువవో మనసా॥ ॥ భావము ॥

చ॥ హరియవతారములే అఖిల దేవతలు
హరిలోనివే బ్రహ్మాండంబులు
హరి నామములే అన్ని మంత్రములు
హరి హరి హరి హరి హరి యనవో మనసా॥ ॥ భావము ॥

చ॥ విష్ణుని మహిమలే విహిత కర్మములు
విష్ణుని పొగడెడి వేదంబులు
విష్ణుడొక్కడే విశ్వాంతరాత్ముడు
విష్ణువు విష్ణువని వెదకవో మనసా॥ ॥ భావము ॥

చ॥ అచ్యుతు డితడే ఆదియు నంత్యము
అచ్యుతుడే అసురాంతకుడు
అచ్యుతుడు శ్రీ వేంకటాద్రి మీద నిదె
అచ్యుత అచ్యుత శరణనవో మనసా॥ ॥ భావము ॥

## 1. BHAVAMULONA

Suddha Dhanyaasi Ragam : Adi Talam
Sangeetakarta : Sri Nedunuri Krishnamurthy

P|| Bhavamulonaa Bhahyamu nandunu
Govinda Govinda yani koluvavoo manasaa || Bhavamu ||

C|| Hariyavataaramule akhila devatalu
HarilOnivE brahmaandambulu
Hari Namamule anni mantramulu
Hari Hari Hari Hari Hari yanavo manasa || Bhavamu ||

C|| Vishnuni Mahimale vihita karmamulu
Vishnuni pogadedi vedambulu
Vishnudokkade viswantaraatmudu
Vishnuvu Vishnuvani vedakavo manasaa || Bhavamu ||

C|| Achyutu Ditade aadiyu nantyamu
Achyutude asuraantakudu
Achyutudu Sree Venkataadri meeda nide
Achyuta Achyauta SaraNanavo manasa || Bhavamu ||

## 2. బ్రహ్మ కడిగిన పాదము

**ముఖారి రాగం : ఆదితాళం**
**సంగీతకర్త : శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ**

ప॥ బ్రహ్మ కడిగిన పాదము
బ్రహ్మము తానె నీ పాదము ॥ ॥ బ్రహ్మ ॥

చ॥ చెలగి వసుధ గొలిచిన నీ పాదము
బలితల మోపిన పాదము
తలకక గగనము తన్నిన పాదము
బలరిపు గాచిన పాదము ॥ ॥ బ్రహ్మ ॥

చ॥ కామిని పాపము కడిగిన పాదము
పాము తలనిడిన పాదము
ప్రేమపు శ్రీసతి పిసికెడి పాదము
పామిడి తురగపు పాదము ॥ ॥ బ్రహ్మ ॥

చ॥ పరమ యోగులకు పరిపర విధముల
పరమొసగెడి నీ పాదము
తిరు వేంకటగిరి తిరమని చూపిన
పరమ పదము నీ పాదము ॥ ॥ బ్రహ్మ ॥

## 2. BRAHMA KADIGINA PADAMU

Mukhari Ragam : Adi Talam
Music Composed by : Sri Rallpalli Anantha Krishna Sarma

P|| Brahma Kadigina Padamu
Brahmamu tane nee padamu || Brahma ||

C|| Chelagi Vasudha Golichina Nee Padamu
Balitala mopina padamu
Talakaka Gaganamu tannina padamu
Balaripu gaachina padamu || Brahma ||

C|| Kamini Papamu kadigina padamu
Pamu Talanidina padamu
Premapu Sreesati pisikedi padamu
Pamidi Turagapu Padamu || Brahma ||

C|| Parama Yougulaku paripari vidhamula
Paramosagedi nee padamu
Tiru Venkatagiri tiramani chupina
Parama padamu nee padamu || Brahma ||

## 3. ఎంత మాత్రమున

**బృందావని, మామామాళవగౌళ – మిశ్రచాపుతాళం**
**సంగీతకర్త : శ్రీ కడయనల్లూర్ వెంకట రామన్**

ప॥ ఎంత మాత్రమున ఎవ్వరు దలచిన అంత మాత్రమే నీవు
అంతరాంతరము లెంచి చూడ పిండంతే నిప్పటి యన్నట్లు ॥ ॥ ఎంత ॥

చ॥ కొలుతురు మిము వైష్ణవులు కూరిమితో విష్ణుడని
పలుకుదురు మిము వేదాంతులు పరబ్రహ్మంబనుచు
తలతురు మిము శైవులు తగిన భక్తులును శివుడనుచు
అలరి పొగడుదురు కాపాలికు లాదిభైరవుండనుచు ॥ ॥ ఎంత ॥

చ॥ సరి నెన్నుదురు శాక్తేయులు శక్తిరూపు నీవనుచు
దరిశనములు మిము నానావిధులను తలపుల కొలదుల భజింతురు
సిరుల మిము నే యల్పబుద్ధి దలచిన వారికి అల్పంబవుదువు
గరిమల మిము నే ఘనమని దలచిన ఘన బుద్ధులకు ఘనుడవు
నీవలన కొరతే లేదు మరి నీరు కొలది తామెరవు
ఆవల భాగీరథి దరి బావుల ఆ జలమే ఊరినయట్లు
శ్రీవేంకటపతి నీవైతే మము చేకొని వున్న దైవమని
ఈవల నే నీ శరణననెదను ఇదియే పర తత్వము నాకు ॥ ॥ ఎంత ॥

## 3. ENTAMATRAMUNA

Brindavani, MaayaamaaLavagowLa Ragamalika - Misrachaapu Talam
Music Composed by : Sri Kadayanallur Venkataraaman

P|| Enta maatramuna evvaru dalachina anta maatramee neevu
Antaraantamu lenchi chUda pinDamtE nippaTi yannaTlu || Enta ||

C|| Koluturu mimu veishnavulu kUrimitO VishNuDani
Palukuduru mimu vEdAmtulu parabrahmamanuchu
Talaturu mimu Seivulu tagina Bhaktulunu SivuDanuchu
Alari pogaDuduru kApAliku lAdiBheiravunDanuchu || Enta ||

C|| Sari nennuduru Sakteyulu SatkirUpu nIvanuchu
DariSanamulu mimu nAnAviDhulanu talapula koladula Bhaginturu
sirula mimu nE yalpaviddhi dalachina vAriki alpambavuduvu
garimala minu nE ghanamani dalachina ghana buddhulaku ghanuDavu
Neevalana koratE lEdu mari nIru koladi tAmeravu
Aavala Bhageeradhi dari bavula aa jalamE Uurinayatlu
sree vEnkatapati nIveitE mamu chEkoni unna deivamani
eevala nE nI SaraNanedanu idiyE para tatvamu naaku || Enta ||

## 4. పొడగంటిమయ్య మిమ్ము

**మోహన రాగం : ఆదితాళం**
**సంగీతకర్త : శ్రీ డి.పశుపతి**

ప॥ పొడగంటిమయ్య మిమ్ము పురుషోత్తమా మమ్ము
నెడయకవయ్య కోనేటిరాయడా ॥ ॥ పొడగంటి ॥

చ॥ కోరి మమ్ము నేలినట్టి కులదైవమా! చాలా
నేరిచి పెద్దలిచ్చిన నిధానమా
గారవించి దప్పిదీర్చు కాలమేఘమా! మాకు
చేరువ చిత్తములోని శ్రీనివాసుడా! ॥ ॥ పొడగంటి ॥

చ॥ భావింప కైవసమైన పారిజాతమా! మమ్ము
చేవదేర గాచినట్టి చింతామణీ
కావించి కోరికలిచ్చే కామధేనువా! మమ్ము
తావై రక్షించేటి ధరణీధరా! ॥ ॥ పొడగంటి ॥

చ॥ చెడనీక బ్రతికించే సిద్ధమంత్రమా! రోగా –
లడచి రక్షించే దివ్యౌషధమా!
బడిబాయక తిరిగే ప్రాణబంధుడా! మమ్ము
గడయించినట్టి శ్రీ వేంకటనాథుడా ॥ ॥ పొడగంటి ॥

## 4. Podagantimayya mimmu

Mohana Raagam : Adi Talam
Music Composed by : Sri D. Pasupati

P|| PodaganTimayya mimmu purushOttamaa mammu
neDayakavayya kOnETiraayaDaa || Podaganti ||

C|| Kori mammu nElinaTTi kuladeivamaa! chaalaa
nErichi peddalichchina niDhaanamaa
Gaaravinchi dappidIrchu kaalamEghamaa! maaku
Cheruva chittamulOni SreenivaasuDaa || Podaganti ||

C|| Bhavimpa keivasameina paarijaatamaa! mammu
chEvadEra gaachinaTTi chintaamaNI
kaavinchi kOrikalichchE kaamaDhEnuvaa! mammu
taavei rakshinchETi dharaNIdharaa! || Podaganti ||

C|| cheDanIka bratikinchE siddhamantramaa! rOgaa
laDachi rakshinchE divyowshadhamaa!
baDibaayaka tirigE praaNabandhuDaa! mammu
gaDiyinchinaTTi sree vEnkaTanaadhuDaa! || Podaganti ||

## 5. కొండలలో నెలకొన్న

**హిందోళ రాగం : ఆదితాళం**
**సంగీతకర్త : శ్రీ ఎం.ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ**

ప॥ కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు వాడు
కొండలంత వరములు గుప్పెడువాడు॥ ॥ కొండలలో ॥

చ॥ కుమ్మర దాసుడైన కురువరత్తినంబి
ఇమ్మన్న వరములెల్ల ఇచ్చినవాడు
దొమ్ములు చేసినయట్టి తొండమాన్ జక్కురవర్తి
రమ్మన్న చోటికి వచ్చి నమ్మిన వాడు ॥ ॥ కొండలలో ॥

చ॥ అచ్చపు వేడుకతో అనంతాళువారికి
ముచ్చిలి వెట్టికి మన్నుమోచిన వాడు
మచ్చిక దొలక తిరుమల నంబి తోడుత
ఇచ్చినిచ్చ మాటలాడి నచ్చిన వాడు ॥ ॥ కొండలలో ॥

చ॥ కంచిలోన నుండ తిరుక్కచ్చి నంబి మీద కరు
ణించి తన యెడకు రప్పించిన వాడు
ఎంచనెక్కుడైన వేంకటేశుడు మనలకు
మంచివాడై కరుణ పాలించినవాడు॥ ॥ కొండలలో ॥

## 5. KONDALALO NELAKONNA

HindoLaraagam : Aadi Talam
Music Composed by : Sri M.S. Bala Subrahmanya Sarma

P|| KondalalO nelakonna kOnETi raayuDu vaaDu
Kondalamta varamulu guppeDuvaaDu||
|| KondalalO ||

C|| Kummara daasudeina kuruvarattinambi
immanna varamulella ichchinavaaDu
dommulu chEsinayaTTi tonDamaan jakkuravarti
rammanna chOTiki vachchi nammina vaaDu
|| KondalalO ||

C|| Achchapu vEDukatO anamtaaLuvaariki
muchchili veTTiki mannumOchina vaaDu
machchika dolaka tirumala nambi tODuta
ichchinacha maTalaaDi nachchina vaaDu||
|| KondalalO ||

C|| KanchilOna numDa tirukkachchi nambe mIda karu
Ninchi tana yeDaku rappinchina vaaDu
enchanekkuDeina vEmkaTESuDu manalaku
manchivaaDei karuNa paalinchinavaaDu||
|| KondalalO ||